# భూభారతి చట్టంతో భూసమస్యలు పరిష్కారం

### రైతులకు ఉచిత న్యాయ సేవలు

### ఆధార్ తరహాలో భూకమతాలకు భూదార్ సంఖ్య కేటాయింపు

### అవగాహన సదస్సుల్లో కలెక్టర్ పమేలా సత్పతి



మానాకొండూరు, ఏప్రిల్ 24 (వాయిస్ టుడే): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంతో గడువులోగా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మానకొండూర్ లోని కేఎస్ఆర్ ఫంక్షన్ హాల్, శంకరపట్నంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులకు కలెక్టర్ హాజరై చట్టంతో కలిగే ప్రయోజనాలు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మండలంలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ధరణి చట్టంతో చిన్న సమస్య పరిష్కారం కోసమైనా సివిల్ కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడే వారన్నారు. కానీ భూభారతి చట్టంలో రెండంచెల అప్పీలు వ్యవస్థ తీసుకొచ్చారని దీంతో చాలావరకు భూ సమస్యలు తహసీల్దార్, ఆర్డీఓ స్థాయిలోనే పరిష్కారం అవుతాయని వివరించారు. నూతన చట్టంలో తప్పుల సవరణకు అవకాశం ఉంటుందని పేదలకు ఉచిత న్యాయ సేవలు కూడా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మనకు ఆధార్ తరహాలో భూ కమతాలకు భూదార్ సంఖ్య కేటాయించనున్నట్లు వివరించారు. దీంతో భూ ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. గతంలో రికార్డులు చూసి రిజిస్ట్రేషన్లు చేసేవారని కొత్త చట్టంలో మాత్రం క్షేత్రస్థాయిలో పరిశీలించి, వివరాలు తెలుసుకున్న తరువాతనే రిజిస్ట్రేషన్లు చేస్తారని అన్నారు. భవిష్యత్తులో వివాదాలకు ఆస్కారం లేకుండా పట్టాదారు పాసు పుస్తకాల్లో సమగ్ర వివరాలతో హద్దులను పేర్కొంటూ భూమి పటం (మ్యాపు) పొందుపరుస్తామని వివరించారు. ఈ చట్టంలో నివాస స్థలాలు, గ్రామకంఠం, ఆబాది స్థలాలు, వ్యవసాయేతర భూముల వివరాలను కూడా పొందుపరుస్తున్నట్లు పేర్కొన్నారు. ఎవరైనామోసపూరితంగా ప్రభుత్వ భూములు, దేవాదాయ శాఖ, ఆబాది భూములు, అసైన్డ్ భూములు పొందితే విచారించి వాటిని రద్దు చేసే అధికారం అధికారులకు ఉంటుందని స్పష్టం చేశారు. తమ భూ సమస్యలు పరిష్కరించాలని అప్పీలు చేసుకున్న రైతులకు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి తమ భూములపై పూర్తి హక్కులు కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. భూ భారతి చట్టం ప్రవేశం పెట్టడానికి ముందు క్షేత్రస్థాయిలో భూ సమస్యలు పరిష్కరించేందుకు తహసిల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్, కలెక్టర్ కు అధికారాలు ఇచ్చారన్నారు. దీంతో గతంలో కలెక్టర్ వద్ద పెండింగ్ లో దరఖాస్తుల సంఖ్య 11వేల నుంచి రెండు వేలకు తగ్గిందన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

భీమదేవరపల్లి: ఏప్రిల్ 24 ( వాయిస్ టుడే ప్రతినిధి ) హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల లోని ముస్తఫాపూర్, ధర్మారం గ్రామాలలో వెన్నెల గ్రామక్య సంఘం, మహాలక్ష్మి గ్రామక్య సంఘాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొలుగోలు కేంద్రాలను ఏపిఎం దేవానంద్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతులకు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని తెలిపారు. దళారులను నమ్మి మోసపోవద్దని వారు సూచించారు.( గ్రేడ్ ఏ )క్వింటాకి 2320 సాధారణ రకం 2300 కనీసం మద్దతు ధరతో పాటు సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ ప్రభుత్వం ఇవ్వనున్నట్లు తెలిపారు. గతంలో మన మండలంలో రెండు మాత్రమే ఐకెపి కేంద్రాలు ఉండేవని, ఇప్పుడు మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో రైతులు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదు అనీ ,కొత్తగా ఐదు ఐకెపి కేంద్రాలను ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. ఐకెపి కేంద్రాల వద్ద రైతులకు టార్పల్లి ను కవర్లు, గన్ని బ్యాగ్స్ సంబంధించిన దారం, ఐకెపి సెంటర్ వారే అందిస్తారని , తేమ 17 శాతం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పద్మ, ఏ ఈ ఓ సాధన, సుమలత, కమ్యూనిటీ కోఆర్డినేటర్ నాగమణి ,సదానందం, వెన్నెల గ్రామ ఐక్య సంఘం అధ్యక్షురాలు హైమావతి, అయ్యప్ప గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు శ్రీలత, సి ఏ లు వినోద, మంజుల కాంగ్రెస్ నాయకులు నాగరాజు, మాడుగుల సంపత్ కుమార్, మాజీ ఎంపిటిసిలు, మహిళ కాంగ్రెస్ నాయకులు అన్నపూర్ణ ,మంజుల ధర్మారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు దావీద్ , చందర్ రావు,సంపత్ ,రామ్ సృజన్ రావు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గన్నవరంలో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపిన అధికారులు



కృష్ణా జిల్లా ప్రతినిధి(గన్నవరం): గన్నవరం లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకుని అధికారులు ఆక్రమణలను తొలగించారు. గాంధీ బొమ్మ సెంటర్లో కూడలిలో, నూజివీడు వెళ్లే ప్రధాన రహదారి వెంబడి ఆక్రమించుకొని వ్యాపారులు సాగిస్తున్న వారి దుకాణాలను గురువారం అధికారులు తొలగించారు. గన్నవరం లో విపరీతంగా ట్రాఫిక్ పెరిగిపోవడంతో, వాహనదారులు ప్రమాదాలకు గురికాకుండా ఉండాలని చర్యలు చేపట్టారు. విద్యార్థులు. మహిళలు, రోడ్డు దాటాలంటే నిత్యం అనేక ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా దుకాణాల కారణంగా వాహనాలను రోడ్లపై నిలుపుదల చెయ్యడం తో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆక్రమణ లపై రెవెన్యూ, పోలీసు, పంచాయతీ, సంబంధిత శాఖ ల అధికారులు ఉక్కుపాదం మోపి తొలగించారు..అధికారుల తీరు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## భూములకు రక్షణ కవచంగా భూభారతి చట్టం

### అవగాహన సదస్సులో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్



వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 25 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు భూభారతి చట్టం అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్,సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి , ఆర్టీఏ మెంబర్ సూర్య వర్మ, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, పిఏసీ చైర్మన్ శివయ్య ,ఆర్డీవో రామ్మూర్తి,ఇతర అధికారులు ,రైతులు భూ భారతి చట్టం పై రైతులకు పలు అంశాల పై అవగాహన కల్పించిన అధికారులు..

భూముల సమస్యల పరిష్కారానికి రైతుల సందేహాలు నివృతి చేసిన అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్ మీ భూములకు సంబంధించి ఈ ప్రభుత్వంలో రక్షణగా ఎలాంటి వివాదాలకు లేకుండా ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చింది

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో భూ భారతి పై అవగాహన సదస్సు నిర్వహిస్తుంది

భూమి అంటే అదొక గౌరవం గతంలో భూముల వివరాలు గ్రామాల వారిగా ఉండేవి హద్దులతో సహా చెప్పే పెద్దనుషులు ఉండేవారు.. అప్పట్లో మాటకు అంత విలువ ఉండేది సాదా కాగితాల మీద రాసుకొని అదే పత్రంగా ఉండేది తరువాత రిజిస్ట్రేషన్ ల ద్వారా జరిగింది. భూముల విలువ పెరిగిన తర్వాత ఒక్కో భూమి ఇద్దరు రిజిస్ట్రేషన్ చేసుకోవడం అన్నదమ్ముల పంచాయితీ భూముల మధ్య వివాదం గా మారింది

ధరణి వచ్చిన తరువాత భూముల పంచాయితీ పెరిగింది భూ భారతి చట్టం ద్వారా భూమి ఎవరిదో సమగ్ర వివరాలతో భూ భారతి చట్టం తెచ్చాం.. భూమి అమ్ముకోవాలన్న కొనాలన్నా పూర్తిగా వివరాలు ఉంటాయి. వారసత్వ భూముల్లో కూడా పంచాయతి ఉంది.. న్యాయబద్ధంగా విచారణ జరిగిన తర్వాత భూమి సమస్యలు పరిష్కారం అవుతాయి.. కోర్టుల వరకు పోవాల్సిన అవసరం లేదు.ఎమ్మార్వో ,ఆర్డీవో ,కలెక్టర్ ల ద్వారానే సమస్య పరిష్కారం అవుతుంది. ధరణి ద్వారా 30-40 లక్షల సమస్యల పై అప్లికేషన్లు వచ్చాయి..

భూ భారతి ద్వారానే ప్రతి భూమికి సమస్య పరిష్కారం అవుతుంది ప్రభుత్వ భూములు ఎవరు కబ్జా చేసిన కలెక్టర్ దృష్టికి తీసుకురండి..ఎవరు కబ్జా రాజకీయాలకు అతీతంగా వాటిని కాపాడుతాం.. వాటిని అభివృద్ధి కొరకు వాడతాం.. ఎక్కడైనా పేదలకు భూములు దానం చేసి ఉండి... దానం చేసిన వారు మళ్ళీ గుంజుకున్న అన్నిటికీ రికార్డులు ఉంటాయి.. భవిష్యత్ లో భూ పంచాయితీ లు ఉండవు.. ప్రభుత్వం అనేక రకాలుగా ఆలోచన చేసి భూ భారతి తీసుకొచ్చింది మీకు ఏ సమస్య ఉన్న అప్లికేషన్ పెట్టుకోండి. జూన్ 2 నుండి క్షేత్ర స్థాయిలో అమలు అవుతుంది మీ సమస్య ఏమున్నా అధికారుల దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారం అయ్యే విధంగా అధికారులు చొరవ తీసుకుంటారు.. భవిషత్ లో సమస్యలు ఉండవు..

# దేశాభివృద్ధి చూసి ఓర్వలేక పాకిస్తాన్ ఈ దాడిని ప్రోత్సహించింది: ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)



ఎన్టీఆర్ జిల్లా ప్రతినిధి(విజయవాడ) : దేశాభివృద్ధి చూసి ఓర్వలేక ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పక్కదేశమైన పాకిస్తాన్ సహకారంతో పహల్గాంలో ఉగ్రవాదులు టూరిస్టులపై దాడికి పాల్పడ్డారని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. కృష్ణాజిల్లా మిల్క్ యూనియన్ (విజయ) చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో గురువారం మిల్క్ ఫ్యాక్టరీలో పహల్గాంలో ఉగ్రవాదులు టూరిస్టులపై జరిపిన దాడిని ఖండిస్తూ, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ మానవహారం నిర్వహించారు. ఈ మానవహారం కార్యక్రమంలో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొని ఉగ్రవాదుల దాడిని ఖండించారు. ఉగ్రవాదం నశించాలి,దోషులను శిక్షించాలంటూ నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ ఆధ్వర్యంలోనే ఈ దాడి జరిగిందని భారతదేశం గట్టిగా విశ్వసిస్తుందన్నారు. ఈ ఉగ్రదాడిలో అమాయకులు చనిపోవడం దేశ ప్రజలందర్నీ కలిచివేసిందన్నారు. కులమతాలకు అతీతంగా దేశ ప్రజలందరితో పాటు కాశ్మీర్ ప్రాంత ప్రజలు కూడా శాంతినే కోరుకుంటూ ఈ దాడిని ఖండించారని తెలిపారు. ఇలాంటి దాడుల చేసి దేశ ప్రజల ఐక్యతను విచ్ఛనం చేయలేరని చేయలేన్నారు. సైనిక దుస్తుల్లో వచ్చి ఇలాంటి దాడులకి పాల్పడిన దోషులను త్వరలోనే పట్టుకుని కేంద్రం ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందన్నారు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా కేంద్ర ప్రభుత్వం భద్రత పరంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందన్నారు. ఉగ్రవాదుల దాడుల మృతి చెందిన మృతుల కుటుంబాలకు దేశ ప్రజలందరూ అండగా వుంటారని తెలిపారు. ఈ ఉగ్రవాదుల దాడిలో గాయపడిన వారికి సానుభూతి తెలుపుతూ, మృతి చెందిన వారికి సంతాపం తెలియపర్చారు. మృతి చెందిన వారిపవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు. కృష్ణాజిల్లా మిల్క్ యూనియన్ (విజయ) చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ .కాశ్మీర్ ప్రాంతంలో ప్రశాంత వాతావరణానికి విఘాతం కలిగించేలా దాడికి తెగబడిన ఉగ్రవాదుల పట్ల కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఉపేక్షించబోదన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్న), రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధానకార్యదర్శి ఫతావుల్లాహ్, రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు ఆషా, ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు సొలంకి రాజు, పశ్చిమనియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు సుఖాసి సరిత, పశ్చిమ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఆర్.మాధవ, పశ్చిమ నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షుడు నమ్మిభాను ప్రకాష్, రాష్ట్ర బిసి సెల్ నాయకులు గుర్రం కొండ, క్లస్టర్ ఇన్చార్జ్ లు యేదుపాటిరామయ్య, సుఖాసి కిరణ్, భవానీ ప్రసాద్, సుబ్బారెడ్డి, లోకేష్, డివిజన్ అధ్యక్షులు నాగోతిరామారావు,గంగాధర్ రెడ్డి, బుదాలి నందకుమారి, పీతాని పద్మ,చిన్న సుబ్బయ్య, ఈశ్వర్, రేగళ్ల లక్ష్మణరావు, ముదిరాజు శివాజీ, కునికికొండయ్య,సలీమ్, టిడిపి నాయకులు శివశర్మ, తిరుమలేషు,గంగవరపు మురళీ, ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర్ బాబుతో పాటు మిల్క్ ఫ్యాక్టరీ బోర్డ్ మెంబర్స్ , ఎంప్లాయిస్ పాల్గొన్నారు.



## నేను ఐ పి పెట్టాను అనేది పూర్తిగా అవాస్తవం

### కేవలం గడువుకోసం మాత్రమే నోటీసులు ఇచ్చాను

### సిద్ధంశెట్టి శ్రీనివాస్ రావు కు ఈ నోటీసులకు ఎలాంటి సంబంధం లేదు.

### -చిదురాల సతీష్

వాయిస్ టుడే ములుగు జిల్లా బ్యూరో( ఏప్రిల్ 24) మంగపేట మండలం కమలాపురం లో గత కొన్ని సంవత్సరాల నుండి నేను కిరాణం షాపు నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తూ కుటుంబాన్ని పోషించుకొంటున్న క్రమంలో వ్యాపారంలో నష్టం వచ్చి అప్పుల వాళ్లకు ఇచ్చే పైసలకు కొంత గడువు కోసం లాయర్ ద్వారా లీగల్ నోటీసులు మాత్రమే ఇచ్చాను అని చిదు రాల సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం సిద్ధంశెట్టి శ్రీనివాస్ రావు పేరుతో గుర్తు తెలియని వ్యక్తులు కరపత్రాలు పంచారు. అందులో సిద్ధంశెట్టి శ్రీనివాస్ రావు వ్యాపారపరంగా, రాజకీయ పరంగా అతని ఎదుగుదల ఓర్వని కొందరు వ్యక్తులు అతని ద్వారా నేను ఐ పి పెట్టాను అని కరపత్రం లో ముద్రించి ప్రచారం చేస్తున్నారు. నేను ఎలాంటి ఐ పి(ఇన్సలవెన్స్ పర్సన్) పెట్టలేదు నాకు ఎవరు సహకరించలేదు నాకు కమలాపురం లో 40లక్షల బిల్డింగ్ ఉంది. దానిని అమ్మడంలో కొంత ఆలస్యం అవుతుంది. అందుకే గడువుకోసం కేవలం లీగల్ నోటీసులు మాత్రమే ఇచ్చాను. దానికి కొంతమంది వ్యక్తులు తెరచాటుగా సిద్ధంశెట్టి శ్రీనివాసరావు పేరును సమాజంలో బద్నామ్ చేయడానికి నన్ను శ్రీనివాసరావు ఐ పి పెట్టడానికి ప్రోత్సహించాడని ప్రచారం చేయడం తప్పు నేను ఐ పి ఎందుకు పెడతాను నాకు లక్షల విలువ చేసే ఇల్లు ఉంది నేను సమాజంలో మళ్ళీ వ్యాపారం చేయాలని చూస్తున్నాను. ఇలా దొంగచాటున పేర్లు పెట్టకుండా దొంగపనులు చేస్తున్నది కరపత్రం పంచిన దొంగలు కదా? కరపపత్రాలు వేస్తే పేరు పెట్టి వేస్తారు కాని మీ దొంగలవలే సిద్ధంశెట్టి శ్రీనివాసరావు ను ఎదుర్కొనలేక దొంగచాటు కుట్రలు పన్నుతున్నారు. దమ్ముంటే ప్రజల మద్యలో వచ్చి తేల్చుకోండి కాని ఇలా నన్ను శ్రీనివారావుని కించపరుచాలని చూడకండి మీరు చేసేది ప్రజలు చూస్తున్నారు. నేను అప్పు ఉన్న 18మందికి ఎనిమిది నెలల గడువు కోరుతూ నోటీసులు ఇచ్చిన లాయర్ సమక్షంలో వారికి ఒప్పంద పత్రం రాసి ఇచ్చాను. కావున ప్రజలు గమనించగలరు.



## కత్తిగూడెం ఇసుక క్వారీ నిర్వహణకు ఆమోదం

వాయిస్ టుడే మంగపేట:(ఏప్రిల్ 24): మంగపేట మండలం కత్తి గూడెం గ్రామం లో గురువారం పం చాయతీ కార్యదర్శి చదలవాడ కృష్ణజి అధ్యక్షతన ఇసుక క్వారీ పెసా గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలో ఉన్న 12 మంది గిరిజన ఓట ర్లకు 12 మంది హాజరు కావడంతో కోరం ఉన్నందువల్ల రిజిస్టర్ సోసైటీ అయిన శ్రీ ఆంజనేయ ట్రైబల్ ఇసుక సోసైటీకి ఇసుక క్వారీ నిర్వహణ బాధ్యతలు ఇస్తున్నట్లు చేతులు ఎత్తి ఏకగ్రీ వంగా ఆమోదం తెలి పినట్లు ఎంపీడీఓ బద్రు నాయక్ తెలి పారు. ఈ పెసా గ్రామ సభకు గ్రామ స్పెషల్ అఫిసర్ బిక్షపతి, సోసైటీ అధ్యక్షులు మోహన్ రావు,కారో బార్ శ్రీనివాస్,సోసై టీ సభ్యులు పాల్గొ న్నారు.

## మోత్కపల్లి గ్రామ భూముల రక్షణ చర్యలు చేపట్టాలని వినతి

### సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గుగులోతురాంబాబు నాయక్



వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 25 హుస్నాబాద్ నియోజకవర్గం : సిద్దిపేట జిల్లా అక్కన్నపేటమండలంలోని ఈరోజు తేదీ 24/04/2025/మండల కేంద్రంలోని ఈరోజు నూతన ఆర్ ఓ ఆర్ చట్టం భూభారతి పై అవగాహన సదస్సులో ఈరోజు మోత్కులపల్లి గ్రామానికి చెందిన 120 ఎకరాల భూమి గురించిఈరోజు చెప్పడం జరిగింది ఈ భూమి ఎస్ సి, ఎస్ టి, బి సి, వారిది గతంలో పశువులు మేకలు మేపుటకు ఈ భూమిని అప్పటి దొరలు మా గ్రామానికి ఇచ్చినారు మా భూములు మాకు ఇప్పియ్యాలి వెంటనే వారి పట్టా రద్దు చేసి మా గ్రామానికి చెందే విధంగా చూడాలని కోరుకుంటున్నాము వెంటనే స్పందించిన బీసీ వెల్ఫేర్ రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ మరియు జిల్లా కలెక్టర్ స్పందించి వారికి మా గ్రామం తరపున వేడుకొనుచున్నాము వారి పట్టాలు రద్దుచేసి మా భూములు మాకు ఇప్పించగలరు , గుగులోతు రాంబాబు నాయక్ మోత్కులపల్లి మాజీఉప సర్పంచ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## తన సత్తాను నిరూపించుకున్న నిరుపేద విద్యార్థి మాటూరి హాస్య రూప

### భవిష్యత్తును ఉన్నత శిఖరాలకు చేరుకోవడం నా లక్ష్యం



వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 25 హుస్నాబాద్ ప్రతినిధి సిద్దిపేట జిల్లా: హుస్నాబాద్ పట్టణానికి చెందిన మాటూరి హాస్య రూపఇంటర్ రెండవ సంవత్సర%శీ% లో పరీక్షలలో అత్యం త ప్రతిభ కనబ ర్చినది. కరీంనగర్ ఆల్ ఫోర్స్ జూనియర్ కా లేజీలో ఎంపీసీ రెండవ సంవత్సరం చదు వుతున్న హాస్య రూప ఇం టర్ ఫలితాల్లో 1000, మార్కుల కు 973 మా ర్కులు సాధించింది. నిరుపేద కుటుంబా నికి చెందిన మాటూరి గోపి శైలజ దంప తులకు కుమారుడు కుమార్తె. ఈ సం దర్భంగా తల్లిదం డ్రులు మాట్లాడుతూ హాస్య రూప చిన్నప్పటి నుండి చదువులో ప్రతిభ కన పరుస్తూ ఉంది మాకు చాలా సంతో షంగా ఉందన్నారు. హాస్య రూప మాట్లాడుతూ ఐపీఎస్ సాదించ డమే నాలక్ష్యం అన్నా రు.